“ఫజ్ర్ నమాజు కొరకు పలుకబడే అజాన్’లో “హయ్య అలల్ ఫలాహ్” (సాఫల్యము వైపునకు రండి) తరువాత “అస్సలాతు ఖైరుమ్మినన్’నౌమ్” (నిద్ర కంటే నమాజు ఉత్తమమైనది, శుభప్రదమైనది) అని పలుకుట సున్నత్’లో భాగము.”

అనస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “ఫజ్ర్ నమాజు కొరకు పలుకబడే అజాన్’లో “హయ్య అలల్ ఫలాహ్” (సాఫల్యము వైపునకు రండి) తరువాత “అస్సలాతు ఖైరుమ్మినన్’నౌమ్” (నిద్ర కంటే నమాజు ఉత్తమమైనది, శుభప్రదమైనది) అని పలుకుట సున్నత్’లో భాగము.”
[ప్రామాణికమైన హదీథు] [ఇబ్న్ ఖుజైమ, దారు ఖుత్నీ మరియు బైహిఖీ నమోదు చేసినారు:]

అనస్ బిన్ మాలిక్ రదియల్లాహు అన్హు ఇలా తెలియజేస్తున్నారు: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సున్నత్’లో భాగంగా ఆమోదించిన విషయాలలో ఒకటి, ముఅజ్జిన్ (నమాజు కొరకు అజాన్ పలుకు వ్యక్తి), ప్రత్యేకించి ఫజ్ర్ నమాజు కొరకు పలికే అజాన్’లో “హయ్య అలల్ ఫలాహ్” (సాఫల్యము వైపునకు రండి) అని (రెండుసార్లు) పలికిన తరువాత, అతడు “అస్సలాతు ఖైరుమ్మినన్’నౌమ్” (నమాజు నిద్ర కంటే శుభరదమైనది) అని (రెండుసార్లు) పలకాలి.”

http://sunnah.global/hadeeth/te/show/10616